
# పులిమడుగు

హరిమోహనకృష్ణ




అంత మారుమూల పల్లెని బ్యాంక్ పెట్టడానికి సెలక్ట్ చేసిన లీడ్ బ్యాంక్ ఆఫీసర్ని ఎప్పటిలాగే కసిగా ఓసారి తిట్టుకుని రోడ్డు పక్కగా వున్న పాక వైపు నడిచాను. ఆ చుట్టు పక్కల పది కిలోమీటర్లలో అదొక్కటే టీ స్టాల్. అక్కడి నుంచి నేను వెళ్ళాల్సిన 'చాంద్‌పూర్' చేరే వరకూ పచ్చి మంచి నీళ్ళు కూడా దొరకవు. మధ్య ప్రదేశ్ అడవుల్లో ఆకాశంలో నక్షత్రాల్లా చెల్లాచెదురుగా విసిరేసినట్లుండే హోమ్ లైట్స్‌లో 'చాంద్‌పూర్' ఒకటి. రాయ్‌సర్ జిల్లాకి, విదిశ జిల్లాకి మధ్య వున్న బోర్డర్‌లో పరుచుకున్న పర్వత పంక్తులకి ఓ పక్కగా వున్న కుగ్రామం అది. బయటి ప్రపంచంతో అతి తక్కువ సంబంధాలు పెట్టుకుని రోజుల్ని నిర్లిప్తంగా నెట్టేస్తూ కాలం గడిపే అక్కడి వాళ్ళకి ఏడాది క్రితమే బ్యాంక్ నించి అప్పు తీసుకోవడం నేర్పించి, వాళ్ళతో ఋణానుబంధం పెట్టుకున్న మొదటి వ్యక్తిని నేను.

మాసిపోయిన బట్టలు, ప్లాస్టిక్ బూట్లు, తైల సంస్కారం లేని జుట్టు, నోట్లో ఎల్లప్పుడూ పొగని పుట్టించే బీడీతో మాత్రమే మగాణ్ణి చూడడానికి అలవాటుపడ్డ అక్కడ స్త్రీలూ, పిల్లలూ మొదట్లో ఎంత ఎక్సైట్‌మెంట్‌తో నన్ను గమనించేవారో. దానికితోడు నా భాష. తెలుగు యాసలో మాట్లాడే హిందీ. ఇప్పుడిప్పుడే కాస్త లాంగ్వేజ్ ప్రోబ్లమ్ తగ్గి వాళ్ళతో మామూలుగా మాట్లాడగలుగుతున్నాను.

"నమస్కార్... సాబ్"

గాజు గ్లాసులు కడుగుతున్న కుర్రాడు పలకరించాడు. మామూలుగా అయితే అక్కడ వున్న చెక్క బల్ల మీద పన్నెండు గంటల బస్సులో సిటీకి వెళ్ళాల్సిన వాళ్ళు కూర్చుని బాతాఖానీ కొడుతూ కనిపిస్తారు.

"ఏంటి, బస్సు అప్పుడే వెళ్ళిపోయిందా?" ఖాళీగా వున్న బల్ల మీద కూర్చుంటూ అడిగాను.

"లేదు... ఇవాళ అది రాదు."

"ఎందుకని?"

"నిన్న లాస్ట్ ట్రిప్‌లో దాని యాక్సిల్ విరిగిపోయి మధ్యలో ఆగిపోయింది" చేతులు కడుక్కుని మంచినీళ్ళిస్తూ చెప్పాడు.

ఆ బస్ మళ్ళీ సాయంత్రం ఆరు గంటలకి రెండో ట్రిప్ విదిశకు వెడుతుంది. దానిలో నేను వెనక్కి వెళ్ళిపోవచ్చని అనుకున్నాను. ఇప్పుడది కేన్సిల్ అయితే నేను ఇందాక దిగిన బస్సు తప్ప వేరే దారి లేదు. కాని అది మూడు గంటలకే వెనక్కి వెళ్ళిపోతుంది. ఆ తరువాత మళ్ళీ బస్సు లేదు.

క్షణాల్లో నన్ను ఆవహించిన టెన్షన్ నా మొహంలో స్పష్టంగా కనిపించినట్లుంది.

"ఏం సార్... ఇవాళే వెనక్కి వెళ్ళిపోవాలా?" అంటూ అడిగాడు.

సాధారణంగా నేను వచ్చిన రోజే వెనక్కి వెళ్ళడం జరగదు. విదిశలో ఫామిలీ ని పెట్టుకుని మూడు నాలుగు రోజులకొకసారి ఇంటికి వెళ్ళివస్తూ కాలక్షేపం చేస్తున్నాను. రేపు ఉదయం 'దక్షిణ్ ఎక్స్‌ప్రెస్'లో రేవతిని, శ్వేతని విజయవాడకి పంపిస్తున్నాను. ఎనిమిదింబావుకి దాన్ని క్యాచ్ చెయ్యాలి వాళ్ళు. వాళ్ళకి దగ్గరుండి సెండాఫ్ ఇవ్వాలంటే ఈ రోజు నేను వెనక్కి వెళ్ళి తీరాలి. ఒక క్షణం 'చాంద్‌పూర్' వెళ్ళకుండా ఇటునుంచి ఇటే వెళ్ళిపోతే అన్న ఆలోచన వచ్చింది. కానీ, బ్యాంక్ పని కూడా చాలా ముఖ్యమైందే. క్లోజింగ్ వర్క్ ఇంకా పూర్తికాలేదు. ఇవాళ వెళ్ళి కావల్సిన కొన్ని ముఖ్యమైన ఫైల్స్ తెచ్చుకుంటే కాని, రీజనల్ ఆఫీసుకి క్లోజింగ్ రిపోర్ట్ పంపించడానికి వీలు కుదరదు. ఎంత వేగంగా నడిచినా నేను బ్యాంక్ దాకా వెళ్ళి వెనక్కి వచ్చేసరికి మూడు గంటల బస్ దొరకదు.

ముందు నుయ్యి, వెనుక గొయ్యి అంటే ఇదేనేమో. చిరాగ్గా కణతలు రుద్దుకుంటూ అదే విషయం వాడితో చెప్పాను.


వాడు తేలిగ్గా నవ్వేస్తూ అన్నాడు.

"ఇందులో ఇంత కంగారు పడాల్సిన విషయమేముంది. అడ్డదారిలో వెడితే గంటలో మీరు 'చాంద్‌పూర్' చేరుకుంటారు కదా"

రోహిణీ కార్తెలో చల్లటి నీళ్ళు నెత్తిమీద కుమ్మరించినట్లు వినిపించాయా మాటలు.

గోధుమ చేల మధ్య నిలిచి వున్న డొంకదారిలో ఎప్పుడూ నేను వెడుతూ వుంటాను. అడ్డదారి అడవిలోంచి వుందని వినడమే గానీ, ఇంతవరకూ నేనటు వెళ్ళలేదు.

అడవి అంటే మరీ అంత చిట్టడవి కాదు. దూరంగా కనిపించే పర్వతాల్లో, వాటి లోయల్లో పరుచుకున్న దట్టమైన అరణ్యాలకి అది ప్రారంభం మాత్రమే. కుందేళ్ళు, లేళ్ళు లాంటి చిన్న చిన్న జంతువులు తప్ప క్రూర మృగాలు వుండే ప్రదేశం కాదది.




రిస్క్ తీసుకుంటున్నానేమో అని ఒక క్షణం అనిపించినా నేనున్న పరిస్థితిలో ఆ మాత్రం తీసుకోవడం తప్పదనిపించింది.

టీ కలపడానికి పొయ్యి వెలిగిస్తున్న వాణ్ణి వద్దని వారించి, అడవి దారిలో ఎటువైపు ఎంత దూరం వెళ్ళాలి, ముఖ్యమైన బండ గుర్తులు మొదలైన వివరాలు అడిగి తెలుసుకుని, గచ్చ పొదల వైపుగా వడివడిగా నడవడం ప్రారంభించాను.

* * *

నిశ్శబ్దంగా... నిస్తేజంగా వున్న అడవిలో నడుస్తుంటే నా అడుగుల శబ్దం నాకే వింతగా వినిపిస్తోంది. ఎండి నేలకు రాలిన ఆకులు నా పాదం తగలగానే పెళుసుగా పొడివాన్ని సంతరించుకుంటే నర్తకి కాళ్ళ గజ్జెల చప్పుడుని పోలి వుండేదా శబ్దం.

అప్పటికి నేను నడవడం మొదలు పెట్టి ఇరవై నిముషాలు అయింది. ఆకాశాన్ని అంటుతున్నట్టు వున్న టేకు చెట్ల మధ్య నించి సూర్య కిరణాలు పాల ధారల్లా నేలకి చేరుతున్నాయి. సీతా ఫలాలు ఎండిపోయి అలాగే చెట్లకి వేళ్ళాడుతున్నాయి.

ఐస్ క్రీం కప్పు మీది మూతని తీసినట్టు, ముక్కుతో బెరడుని వొలిచి లోపలి పురుగుల్ని తింటున్న వండ్రంగి పిట్టలు రెండు నా అలికిడికి చెదరి చెరో వైపుకీ ఎగిరిపోయాయి.

ఉన్నట్టుండి వీచిన పిల్లగాలి తెమ్మెర సంపెంగపూల వాసనని వెదజల్లుకుంటూ వెళ్ళిపోయింది. దగ్గర్లో ఆ చెట్టేమన్నా వుందేమో అని చూశాను. ఎక్కడా కనిపించలేదు. దూరంగా ఎక్కణ్ణించో అస్పష్టంగా వినిపిస్తున్న నెమలి కూతలు... సమరానికో, సంయోగానికో కసిగా ఆహ్వానిస్తున్నట్టు.

ఇంతలో ఓ పక్కగా సంపెంగ పూలు కనిపించాయి. అవంటే రేవతికి ప్రాణం. గబగబా అటు వైపు వెళ్ళి చేతికందినవి కోసి జేబు రుమాలులో వేసుకున్నాను. ఆంధ్రానించి వచ్చేశాక తల్లో మూరెడు పూలు తురుముకోవడమే గగనమైపోయింది భార్యకి. అక్కడి లాగా బజార్లో పూల దుకాణాలు కనపడవిక్కడ.

సిక్త్‌సెన్స్ ఏదో ప్రమాద సూచికని వెన్నుపూస ద్వారా మెదడుకు చేరవేసింది.

క్షణంలో వెయ్యోవంతు సన్నగా కంపించి మళ్ళీ స్థిమ్మకుంది శరీరం. ఊపిరి బిగబట్టి పరీక్షగా ఆ వైపుకి రెండు నిమిషాలు చూశాక, గుబురుగా వున్న తుమ్మ పొదల వెనగ్గా అస్పష్టంగా కదులుతున్న ఆకారం కనిపించింది. మెల్లగా ఇవతలకి వచ్చేద్దామా అని అనిపించినా సహజమైన క్యూరియాసిటీని అణుచుకోలేక పిల్లిలా అడుగులో అడుగు వేసుకుంటూ ఆ వైపుకి నడిచాను.

పిక్కల దాకా కట్టిన ముతక చీరతో ముంగాళ్ళ మీద కూర్చుని కట్టె పేళ్ళని చిన్న చిన్న ముక్కలుగా విరిచి కట్టగా కడుతున్న ఆమె తుళ్ళిపడి తలెత్తి చూసింది.

ఊహించని దృశ్యం ఎదురైనప్పుడు కలిగే ఉలికిపాటుని కప్పి పుచ్చుకుని పలకరింపుగా నవ్వాను. ఆమె నాకు తెలిసిన మనిషే. పేరు 'అంగూరి'. అక్కడికి రెండు కిలో మీటర్ల దూరంలో వున్న ఖేజడా గ్రామానికి చెందింది. ఆ ఊరు కూడా నా బ్యాంక్ పరిధిలోనే వుంది. ఆమె భర్త తీసుకున్న అప్పు రికవరీ కోసం అప్పుడప్పుడు ఆమె ఇంటికి వెడుతూ వుంటాను. అందరు పల్లెటూరి స్త్రీల్లా అతిగా సిగ్గు పడిపోయే తత్వం కాదామెది. నాతో మరీ కలుపుగోలుగా మాట్లాడుతుంది. ఆ అడవిలో ఎవరొస్తారులే అన్న ఉద్దేశం కాబోలు జారిన పైటని అలాగే ఒదిలేసి నిర్లక్ష్యంగా కూర్చుని పని చేసుకుంటోంది.

"ఏం దొరా... ఇటొచ్చినావ్... వేటకా" అని కిసుక్కున నవ్వి కొంచెం ఆలస్యంగా పమిట తీసి సరిగా వేసుకుంది.

ఆ ఆలస్యంలోనే వుంది జాణతనమంతా.

కొద్ది దూరంలో నేల మీద పడ్డ కుంకుడుకాయల్ని ఏరుతున్న ఆమె తల్లి దగ్గరికి వచ్చి పలకరించింది.

చాంద్‌పూర్ వెళ్ళడానికి నేను వెడుతున్న దారి కరెక్టో కాదు మరోసారి వాళ్ళని అడిగి తెలుసుకున్నాను.

"ఇటువైపు సరాసరి వెడితే మీకు 'పులి మడుగు' కనిపిస్తుంది, అక్కడ్నించి కొంచెం కుడి వైపుకి తిరిగి పది నిముషాలు నడిస్తే చాలు" చెప్పిందామె తల్లి.

పులిమడుగు– చిన్న సైజు చెరువులా వుంటుంది. పూర్వం అడవి లోపల్నించి పులులూ అవీ వచ్చి అక్కడ దప్పిక తీర్చుకుని వెడుతుండేవి. ఇప్పుడవేమీ కనిపించకపోయినా

ఆ పేరు మాత్రం అలాగే నిలిచిపోయింది.

నేను అక్కడ్నించి కదలి ఇవతలికి వచ్చేస్తూ వుంటే వెనకనించి అంగూరి అరిచింది.

"జాగ్రత్త దొరా... అడవిలో పులి తిరుగుతోంది"

ముందుకు వేస్తున్న అడుగుని మధ్యలోనే ఆపేసి వెనక్కి తిరిగి చూశాను. నోటికి చెయ్యి అడ్డు పెట్టుకుని బలవంతంగా నవ్వుని ఆపుకుంటోంది. ఆమె అలా నన్ను ఆట పట్టించడం మామూలే. నేను గూడా తేలిగ్గా నవ్వేస్తూ ముందుకి కదిలాను.

"అసలే ఆడపులి... మీద ఇడి ముద్దు పెట్టుకుంటానంటుందేమో" మళ్ళీ అరుస్తోంది అంగూరి.

నేను మరిక ఆగదల్చుకోలేదు, నాకు ఎక్కువ సమయం గూడా లేదు.

* * *

అక్కడి నుంచి దారి కొంచెం వాలుగా వుండడంతో ఎక్కువ కష్టపడకుండానే వేగంగా నడవగలుగుతున్నాను. వాతావరణం కూడా కొంచెం చల్లగా వుంది. ఎక్కడ్నించో ఘాటుగా తడిసిన మట్టివాసన వీచింది. బహుశా నీటి మడుగు దగ్గర పడుతున్నట్టుంది.

అంతలోనే ఓ వైపు నుంచి చెంగు చెంగున గెంతుకుంటూ గుంపుగా వస్తున్న అడవి కుందేళ్ళు నన్ను చూడగానే కంగారుగా చెల్లాచెదురైతలో వైపుకీ పరుగెత్తాయి. ఆ దృశ్యం చూడడానికి చాలా అద్భుతంగా వుంది. ఆ క్షణంలో శ్వేత నా పక్కనుంటే బావుండేదనిపించింది. అది గుర్తుకు రాగానే ఎందుకో మనసంతా దిగులుగా అయిపోయింది. దాని ముద్దు ముద్దు మాటలు, చిలిపి అల్లర్లు లేక రేపట్నించి ఇల్లంతా బోసిపోతుంది. ఈసారికి ఇక్కడే వుండి పురుడు పోసుకోమని నేనెంత చెప్పినా రేవతి వినలేదు. ప్రసవం ఆడదానికి పునర్జన్మతో సమానం. ఆ సమయంలో అయినవాళ్ళు దగ్గరుంటేనే కాస్త ధైర్యంగా వుంటుందంటుంది.

"నేనూ అయినవాణ్ణే కదా" అంటే, "మీరు ఆ టైంకి అక్కడికి వస్తున్నారు కదా" అంది. ఆడవాళ్ళకి ఈ ప్రసవ వేదన ఎందుకు పెట్టాడో భగవంతుడు. తొలి రాత్రి భర్త తనలో కొత్త దారుల్ని వెతుక్కుంటూ చొచ్చుకుపోతున్న క్షణాన బాధతో విలవిల్లాడిపోయే స్త్రీ, ఏకంగా మరో జీవిని అదే మార్గం గుండా ఎలా బైటికి పంపించగలుగుతుందో.

సన్నగా ప్రారంభమైన పోట్లు తెరలు తెరలుగా పెరిగి పెద్ద నెప్పులై కదులుతున్న బిడ్డతో పాటు పొత్తికడుపు కిందకి పాకి... చీరుకుపోతున్న సున్నితమైన కండరాల అంచుల్ని భగభగా మండిస్తూ, పేగుల్ని మెలిబెట్టి... రక్తాన్ని బొట్లు బొట్లుగా పిండేసే బాధ.

గాఢమైన ఆలోచనల్లోంచి కారణం తెలీని ఉలికిపాటుతో సడన్‌గా స్పృహలోకి వచ్చాను. అప్పటికే నేను నీటి మడుగు పక్కగా నడుస్తున్నాను. కదలిక లేని నీళ్ళల్లో పాల మీది మీగడలా తేలుతున్న నాచు ఆకుపచ్చని తివాసీలా వుంది. అంచుల వెంబడి దుబ్బులుగా పెరిగిన రెల్లుగడ్డి పొదలు.

అంతలోనే నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ సన్నని గురక లాంటిది వినిపించింది. ఛప్పన ఆగబోయి, ఇంతక్రితమే అనవసరంగా భయపడ్డం గుర్తొచ్చి ధైర్యంగా ముందుకి కదిలాను. అదే నేను చేసిన తప్పని అరక్షణం తరువాత అర్థమైంది.

మొదట నిజమా, నా భ్రమా అన్న సంశయం... నాలుగడుగుల దూరంలో పొంచి వున్న మృత్యువులా కనిపించే నిజం నన్ను నిశ్చేష్టుణ్ణి చేసింది. మెదడు మొద్దుబారి, శరీరం అచేతనమై బొమ్మలా నిలుచుండిపోయాను.

గుబురుగా వున్న రెల్లుగడ్డి పొదలో తల బయటికి పెట్టి పడుకుని వున్న పెద్ద పులి... నా అలికిడికి కళ్ళు తెరిచి కొంచెం తల తిప్పి నా వంకే నిశ్చలంగా చూస్తోంది.

ఎప్పుడో జూలో ఇనుప కంచెకి అవతలగా వుండే పులిని చూడడమే తప్ప... అలా స్వేచ్ఛగా అంత దగ్గరగా నాకది తారసపడుతుందని కల్లో కూడా ఊహించలేదు.

జారిపోతున్న గుండెల్ని బలవంతాన బిగపట్టుకుని దాని వంకే చూస్తూ వుండిపోయాను. దాని ఉచ్ఛ్వాస నిశ్వాసలు వేగంగా, అతి స్పష్టంగా నాకు వినిపిస్తున్నాయి. లేత పసుపు రంగు శరీరం మీద నలుపు రంగు చారలు, నుదుటి దగ్గర్నించి చెవుల వెనక్కి పాకి వున్నాయి. గాజు గోళాల్లాని వున్న కళ్ళు క్రూరంగా చూస్తున్నాయి. ఉన్నట్టుండి నోరు పెద్దగా తెరిచింది... ఆవలింతకాబోలు. ఇంకా ఎగిరి పడలేదేం... ఇప్పుడే నిద్ర లేచినట్టుంది. బద్ధకంగా వుందేమో. ఈ వేళ మధ్యాహ్న భోజనంగా మనిషి మాంసం దక్కాలని రాసిపెట్టి వుంటాడు దేముడు దాని నుదుటి మీద. అక్కడ్నించి కాలి సత్తువ కొద్దీ పరిగెత్తితే అన్న

---

ప్రముఖ హేతువాది కీ.శే. తాపీ ధర్మారావుగారి కుమారుడు అభ్యుదయ దర్శకుడు అయిన తాపీ చాణక్యగారు నాగేశ్వరరావ్ గారు హీరోగా ఒక మంచి చిత్రాన్ని ఆరంభించారు. ఆ చిత్రానికి 'రోజులు మారాయి' అనే టైటిల్ నిర్ణయించినపుడు 'ఇదేం పేరు కొత్తగా వుంది' అనుకున్నారు ఆ రోజుల్లో. అయితే ఆ సినిమాలో చాలా కొత్త సంగతులు చోటు చేసుకున్నాయి.

ఒక జానపద బాణీలోసాగే పాటను రాయాల్సిందిగా జానపద కవిసార్వభౌమ శ్రీ కొనరాజు రాఘవయ్య గారికి సూచించారు. తన వ్యవహారిక శైలీ విన్యాసంతో మంచిపాటను కొనరాజు గారు రాయడం జరిగింది.

ఆ పాటకు సంగీత దర్శకుడు మాస్టర్‌వేణు పక్కా జానపద సరళిలో ఆంధ్రదేశంలోని పల్లెసీమలు మార్మోగే విధంగా బాణీలు కట్టారు.

మొట్ట మొదటిసారిగా సినీ సంగీతంలో ఈపాటకు డప్పు వాయిద్యాలను ఉపయోగించడం జరిగింది.

చిత్రంలో ఈ పాటను మేటి హిందీ తార వహీదారహమాన్‌పై చిత్రీకరించి చాణక్యగారు తన ప్రతిభను చాటుకున్నారు.

సశాస్త్రీయ సంగీత బాణీలనుకాదని 'డప్పుల మోతలో సంగీతాన్ని నింపేశాడని' కొందరు సినీప్రముఖులు వ్యాఖ్యానించడం కూడా జరిగింది.

ఈ పాటను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో! అనే అనుమానంతోనే చిత్రాన్ని విడుదల చేయడం జరిగింది.

అయితే ఆ పాటే ఆంధ్రదేశంలోని ప్రతిరైతు కుటుంబాన్నీ ఉర్రూత లూగించిన విషయం తెలిసిందే.

ఆ పాటే "ఏరువాకా సాగేరో రన్నో చిన్నన్నా..."

— పి.వి.రమణకుమార్

---

## వార్తాహరుడు.

పత్రికలకే మకుటాయమానమైన పత్రిక 'కృష్ణాపత్రిక' ముట్నూరి కృష్ణారావ్ పంతులుగారి నిర్వహణలో వస్తున్న రోజులలో జరిగిన సంఘటన ఇది. అంతకు ముందు శతావధాని శ్రీ చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారు ఉపన్యాసం ఇచ్చారు. వారి ఉపన్యాసం విన్న కృష్ణారావు పంతులుగారు ఒక వ్యాసం రాశారు.

వ్యాస శీర్షిక ఇది! "శతావధాని చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారి ఉపన్యాసం"

ఐతే ఈ పేరు ప్రెస్ కంపోజింగ్‌లో ఇలా పడింది! "శతావధాని చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి..."

ఇది చూసిన పంతులుగారే నవ్వు ఆపుకోలేకపోయారు. ఐతే ప్రూఫ్ దశలోనే చూశారు కాబట్టి మరలా ఫారం అంతా మార్పించారు.

ఆలోచన వచ్చింది. అది మరీ ప్రమాదమేమో. ఎక్కడో చదివినట్టు గుర్తు, ఇలాంటి పరిస్థితిలో కదల కుండా నుంచుంటే ఎదురైన క్రూర జంతువు కూడా కన్ఫ్యూజన్‌లో పడి పోతుందని. అది కొంచెం పక్కకి తల వంచి అప్పటి వరకూ లోపలికి మడిచి వుంచిన ఓ కాలు నిటారుగా చాచింది. దాని మిగతా శరీరం పొద లోపలికి వుండడం వల్ల కని పించడం లేదు. తల సైజుని బట్టి అంచనా వేస్తే ఎంత లేదన్నా ఐదడు గుల పొడుగు వుంటుందనిపిస్తోంది. అది వెనక్కాళ్ళ మీద లేచి నా మీదకి దూకితే దాని బరువుకి వెనక్కి పడి పోతాను కూడా. పంజాతో కడుపు చీలుస్తుందో, వాడిగా వున్న ముందు కోరలతో మెడ కొరికేస్తుందో. నన్ను పూర్తిగా చంపేశాక తినడం ప్రారం భిస్తుందా... లేక సగం తింటూ వుండగా ప్రాణం పోతుందా... అది నా చర్మాన్ని సపోటా పండు మీది తొక్కలా వొలిచి లోపలి మాంసాన్ని తింటుండగా నేను చూడగలుగు తానా... ఈ లోపలే స్పృహ తప్పుతుందేమో.

మెదడులోని నరాలు తెగేలా ముసురుతున్న ఆలోచనలు. ఇప్పుడు ఇంతలా ఆలోచిస్తున్న ఈ మెదడు కూడా నిర్జీవమై పగిలిన స్కల్ మధ్య నుంచి బయటికి లాగబడి దాని గరుకు నాలుకతో వెన్నపూసలా అద్దుకోబడుతుంది కదా.

ఎక్కడో బందర్లో పుట్టి పెరిగి... ఉద్యోగ ధర్మంగా మధ్యప్రదేశ్ వచ్చి ఇప్పుడిలా ఈ అడవిలో దిక్కులేని చావు చావబోతున్నాను. ఎందుకో ఆ ఊహకి కడుపులో దేవినట్లయి దుఃఖం కమ్ముకొచ్చింది. రేవతీ, శ్వేతా గుర్తుకొచ్చారు. అప్పటివరకూ రోజూ కనిపిస్తున్న డాడీ హటాత్తుగా లేకపోవడాన్ని దాని పసి హృదయం అర్థం చేసుకోగలుగుతుందో లేదో. రేవతికి నా మరణవార్త ఎప్పటికి తెలుస్తుందో! నేను ఇంటికి రాలేదని రేపు ప్రయాణం కేన్సిల్ చేసుకుం టుందో, లేక ఏదైనా పనుండి చాంద్ పూర్‌లోనే వుండిపోయానని అను కుని విజయవాడకి వెళ్ళిపోతుందో. ఎవరైనా ఈ దారి వెంట వస్తేనే కదా నా గురించిన వార్త బయ టికి తెలిసేది. అది కూడా నా శరీరాన్ని ఇక్కడే వుంచి తింటే... అలా కాక అడవి లోపలికి ఈడ్చు కెళ్ళిపోతే నేనేమైపోయానో కూడా తెలీదెవరికీ.

మరణాన్ని అనుభవించడానికి మానసికంగా సిద్ధపడిపోవడం వల్ల కాబోలు కొంచెం ధైర్యంగా వుంది. అది ఎంతకీ కదలకపోవడం నాలో అసహనాన్ని కలిగిస్తోంది. ఆ టెన్షన్ భరించలేక ఏక్షణానో నేనే దాని మీద పడి నన్ను నేను నైవేద్యంగా సమర్పించుకున్నా ఆశ్చర్యం లేదు.

అదిగో కదులుతోంది. లేవడా నికేనా... ఊహు భుక్తాయాసంతో పరుపు మీద దొర్లినట్టు ఓ పక్కగా వత్తిగిలి పడుకుంది. ఇప్పుడు దాని ముఖం అటువైపుకి తిరిగి వుంది. ఎక్కడో కొన ఊపిరితో కొట్టుకుం టున్న బ్రతుకు మీది ఆశ మళ్ళీ చివురించసాగింది.

మొదట కొద్దిగా కదిలి చూశాను. కొంచెం ధీమా వచ్చింది. ఊపిరి బిగపట్టి చప్పుడు కాకుండా పాదాన్ని నిదానంగా కదిల్చి ఓ అడుగు వేశాను. దానిలో ఎటువంటి చల నమూ లేదు. సుడిగుండంలో ముని గిపోతున్న వాడికి ఆఖరి నిమి షంలో ఆధారం దొరికినప్పుడు కలిగే ఫీలింగ్... నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. అయినా ఏ మాత్రం పైకి టెంప్ట్ అవకుండా దాని వంకే పరీక్షగా చూసుకుంటూ నాలు గైదు అడుగులు వెయ్యగలిగాను. ఏ ఎండుటాకో నా కాలి కింద నలిగి చప్పుడు చెయ్యకుండా ఆచి తూచి వేసే ప్రతి అడుగూ... ఓ గొప్ప విజయమే. మరో రెండు అడు గులు వేశాక మెడ తిప్పి దాని వంక చూడడం కష్టమైంది. ఇక ఏదైతే అది అవుతుందని దాని మీద నుంచి దృష్టిని మరల్చి కదలసా గాను. అదీ మరీ భయంకరమైన స్థితి. ప్రతి సెకనూ ఉత్కంఠభ రితమే. అది తల తిప్పి చూస్తుం దేమో... వెనక నించి వచ్చి మీద పడుతుందేమో అన్న భయం. పరి గెత్తాలన్న కోరికను అతి కష్టం మీద అణచుకుని అడుగులో అడుగు వేస్తున్నాను. కానీ నాకు తెలీకుం డానే నా నడకలో వేగం పెరిగి పోతోంది. కొంత దూరం వచ్చాక టెన్షన్ అణచుకోలేక మెల్లిగా వెనక్కి తిరిగి చూశాను. పులి పడుకుని వున్న పొద నుంచి చాలా దూరమే వచ్చాను.... ప్రమాదం దాదాపు తప్పిపోయినట్లే. క్షణం ఆలస్యం చెయ్యకుండా పరుగు ప్రారంభిం చాను. ఒంట్లో ఓపికనంతా కాళ్ళ ల్లోకి కూడగట్టుకుని పరిగెత్తుతు న్నాను. దూరంగా కనుచూపుమేరలో 'చాంద్‌పూర్' గ్రామం కనిపించింది.

* * *

"బహుశా అది ఇంతకు ముందే దేన్నో చంపి కడుపు నిండా తిని వుంటుంది... కదల్లేక పడుకుంది" చేతిలో వున్న తుపాకిని శుభ్రం చేస్తూ అన్నాడు పదమ్ సింగ్.

అతడి ఇంటిలోనే ఓ పక్కగా బ్యాంక్‌కి అద్దెకిచ్చాడు. నేను కుర్చీలో కూర్చుని వేడి వేడి టీ సిప్ చేస్తు న్నాను. మరణం అంచుల దాకా వెళ్ళి వచ్చిన ఫీలింగ్ ఇంకా నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది.


ఇక్కడ చాలా మంది దగ్గర లైసెన్స్ వున్న తుపాకులు వుంటాయి. బందిపోట్ల బారి నుండి తమని తాము కాపాడుకోడానికి ప్రతి ఊరూ సిద్ధంగా వుంటుంది క్కడ.

"మనం తొందరగా వెడితే... అది అక్కడే దొరికే అవకాశం వుంది" ఉత్సాహంగా అన్నాడు కల్లూ పటేల్.

"ఎందుకట... దాని జోలి మనకు, దాని మానాన్న దాన్ని బతక నివ్వరాదా" అరుగు మీద కూర్చుని అడకత్తెరతో పోక చెక్కని ముక్క లుగా చేస్తూ అడిగాడు పదమ్‌సింగ్ తండ్రి. సమాధానం ఎవరి దగ్గరా వున్నట్టు లేదు. పదమ్‌సింగ్ కూడా కొంచెం డైలమాలో ఊగిసలాడు తున్నట్టు అనిపించింది.

నేను మళ్ళీ ఒంటరిగా వెనక్కి వెళ్ళే ప్రశ్నే లేదు. వెడితే చుట్టు తిరిగి రెండు గంటలు నడుచుకుంటూ వెళ్ళాలి. లేదా తుపాకులతో సహా వీళ్ళని తోడు తీసుకుని అడ్డదారిలో వెళ్ళాలి.

బీరువా లోంచి నాకు కావల్సిన ఫైల్స్ తీసి బ్రీఫ్‌కేసులో సర్దుతు న్నాడు సకూర్. అతను ఆ ఊళ్ళోనే వుంటూ బ్యాంక్‌లో టెంప రరీ ప్యూన్‌గా పని చేస్తున్నాడు. నాతో పాటు బస్సు వరకూ అతన్ని కూడా తీసుకెళ్ళాలని ముందే నిర్ణ యించుకున్నాను. సమయం ఒకటి త్వర కావస్తోంది. చుట్టు తిరిగి





నిర్మాతలకు
ప్రదర్శకులకు
ప్రేక్షకులకు
మా
దీపావళి శుభాకాంక్షలు

అన్నపూర్ణ
సినీచిత్ర
చలన-చిత్ర
పంపిణీదారులు
రామచంద్రరావుపేట
ఏలూరు-2. ఫోన్స్: 21411, 20947

వెడితే మూడింటిలోపు అక్కడికి చేరుకోవడం దుర్లభం.

* * *

అప్పటివరకూ వేగంగా నడిచిన మేము పులిమడుగు దగ్గరికి రాగానే చప్పుడు చేయకుండా నిదానంగా నడవడం ప్రారంభించాము. అదృష్టవశాత్తు ఎదురు గాలి వీస్తుండడంతో మా వాసన దానికి సోకే అవకాశం లేదు.

అందర్లోనూ ఒకటే టెన్షన్, పులి ఇంకా అక్కడే వుందా, లేచి వెళ్ళిపోయిందా? అది పడుకుని వున్న పొదని దూరం నుంచే చూపించాను. పదమ్ సింగ్, కల్లూపటేల్ గన్స్ పొజిషన్‌లోకి తెచ్చి లివర్‌ని రిలీజ్ చేసి పేల్చడానికి సిద్ధంగా పట్టుకున్నారు. నలుగురం ఊపిరి కూడా అతి నిశ్శబ్దంగా పీలుస్తూ ఒక్కో అడుగే వేస్తున్నాము.

రెల్లుగడ్డి పొదకి అతి సమీపంగా వచ్చాక కనిపించిందది. ఆయాసంతో వగరుస్తున్నట్టు మూలుగు, గురక కలిసి వింతగా వినిపిస్తోంది. అది పడుకున్న పొజిషన్‌లో ఏ మాత్రం మార్పు లేదు. అంతలోనే దాని చెవులు నిక్కబొడుచుకున్నాయి. మా ఉనికిని పసిగట్టినట్టుంది. ఉలికిపాటుతో తల తిప్పబోయింది. క్షణం ఆలస్యం చెయ్యకుండా కల్లూ పటేల్ చేతిలో తుపాకి పేలింది.

అతితక్కువ రేంజ్‌లో గమ్యాన్ని తగలడం వల్ల దాని మెడని చీల్చుకుంటూ వెళ్ళిన రెండు తూటాలూ కవ్వంతో చిలికినట్టు అక్కడి కండరాల్ని ఛిద్రం చేశాయి.

ఆ క్షణంలో దాని నోటి వెంట వెలువడ్డ అరుపు నా జీవితంలో మర్చిపోలేను. ఏ తెల్లవారురఝామునో మత్తుగా నిద్రపోతున్న నగరం నడిబొడ్డులో బాంబ్ బ్లాస్ట్ జరిగినట్టు, అడవి దద్దరిల్లింది. మెలికలు తిరిగిపోతూ దాని శరీరం రెల్లుగడ్డి చాటు నుంచి బైటపడింది. విద్యుద్ఘాతం తగిలినట్టు నలుగురం మ్రాన్పడిపోయాం.

దాని వెనుక కాళ్ళ మధ్య... స్రవిస్తున్న రక్తంతో పాటు ఈ భూమ్మీదకి రావడానికి సిద్ధంగా వున్న పులి కూన... ఇంకా తొలి ఊపిరి పీల్చుకోకముందే తల్లిని కోల్పోతున్న పసికూన. కొడిగట్టిపోతున్న ప్రాణాల్ని కళ్ళల్లోకి తెచ్చుకుని మమ్మల్ని తేరిపార చూస్తోంది పెద్ద పులి. ఆకల్ని తీర్చుకోవడం కోసం ఎదుటి ప్రాణిని చంపే క్రూర జంతువులు అరణ్యాల్లో వుంటాయి.

సరదా కోసమో, బల ప్రదర్శన కోసమో, ముందు జాగ్రత్త కోసమో కిరాతకంగా చంపే రెండు కాళ్ళ క్రూర జంతువుల్ని ఇప్పుడే చూస్తున్నట్టుందది. ఆఖర్న దాని చూపులు నా మీద నిల్చిపోయాయి. దాని గాజు కళ్ళు నాకిప్పుడు క్రూరంగా కనిపించడం లేదు. బహుశా నా కళ్ళే దానికి క్రూరంగా కనిపిస్తున్నాయేమో. దాని చూపులో చూపు కలపలేక ముఖం పక్కకి తిప్పేసుకున్నాను. భయంతో కాదు, సిగ్గుతో. తల్లి మృత శరీరం నుంచి పూర్తిగా బైటకి రావడానికి ఇంకా విశ్వప్రయత్నం చేస్తూనే వుంది పులికూన.

సకూర్‌ని తోడుగా తీసుకుని నిదానంగా అక్కడ్నించి కదిలి ఇవతలకి వచ్చేశాను. నా కసలే ఎక్కువ సమయం లేదు. మళ్ళీ బస్సు మిస్సయితే డెలివరీకి పుట్టింటికి వెడుతున్న నా భార్యకి ప్రేమగా వీడ్కోలు చెప్పడానికి వీలు కుదరదు కదా! ●

### కర్మణ్యే...

కాశీకృష్ణాచార్యులు సంస్కృతంలో మహా పండితులు. వారిని సంస్కృత భాషా వ్యాప్తి కోసం తమ దేశం రమ్మని ఆహ్వానించారు జర్మనీ పండితులు.

"ఈ వయస్సులో యీ కర్మణ్య దేశం వదలి ఆ శర్మణ్య దేశ నివాసమా?" అని నవ్వించారు ఆచార్యులు, ఆహ్వానించినవారిని.

'మరపురాని మనీషి'
తిరుమలరామచంద్ర